వాడివేడిగా గ్రామ సభలు

- అధికారులను నిలదీసిన గ్రామస్తులు
- ఆయా పార్టీల నాయకుల మధ్య వాగ్వాదాలు
- పోలీసుల పహరాలో సభల నిర్వహణ

ఇస్సానగర్‌లో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, జనవరి 23 : జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన గ్రామ, వార్డు సభలు వాడివేడిగా, గందరగోళంగా అధికారుల నిలదీతల మధ్య కొనసాగాయి. గ్రామ సభల వద్ద గొడవలు జరుగకుండా పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు. నస్రుల్లాబాద్, బీర్కూర్ మండలాల్లోని గ్రామాల్లో వాడి వేడిగా గ్రామ సభలు కొనసాగాయి. నస్రుల్లాబాద్ మండలం అంకోల్ తండాలో నిర్వహించిన గ్రామసభలో అర్హులైన వారికి ఇండ్లు మంజూరు కాలేదని, అనర్హులకు మంజూరయ్యాయని గ్రామస్తులు అధికారులను నిలదీశారు. బీబీపేట మండలం జనగామ, ఇస్సానగర్, మాందాపూర్, యాడారం గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభలు రసాభాసగా మారాయి. ఇస్సానగర్, మాందాపూర్, యాడారం గ్రామ సభల్లో అర్హులైన వారి పేర్లు జాబితాలో రాకపోవడంతో గ్రామస్తులు అధికారులను నిలదీశారు. పోలీస్ సిబ్బంది గ్రామస్తులను సముదాయించారు. దోమకొండ మండలంలోని సంగమేశ్వర్, అంబారీపేట, ముత్యంపేట గ్రామాల్లో గురువారం గ్రామ సభలు నిర్వహించగా పలువురు పేర్లు జాబితాలో రాకపోవడంతో అధికారులను నిలదీశారు. బాన్సువాడ మండలంలోని ఆయా గ్రామా ల్లో గ్రామ సభలు నిర్వహించగా రేషన్ కార్డుల లబ్ధిదారుల లిస్టుల్లో తమ పేర్లు లేకపోవడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. మాచారెడ్డి మండలంలోని అక్కాపూర్, కొత్తపల్లి గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. కామారెడ్డి మండలం నర్సన్నపల్లిలో నిర్వహించిన గ్రామ సభలో అదనపు కలెక్టర్ విక్టర్ పాల్గొన్నారు. జాబితాల్లో పేర్లురాని వారు మళ్లీ దరఖాస్తు సమర్పించవచ్చని తెలిపారు. రాజంపేట మండలం పొందుర్తి, కొండాపూర్, షేర్ శంకర్ తండా, గుడి తండాలో గ్రామసభలు నిర్వహించగా జాబితాలో పేర్లురానివారు ఆవేదన వ్యక్తం చేశారు. గాంధారి మండలం మాధవపల్లిలో నిర్వహించిన సభలో కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలకు అర్హులైన పేదలకు ప్రాధాన్యం కల్పిస్తామన్నారు. ఎల్లారెడి మండలం భిక్నూర్, సాతెల్లి, శివ్వాపూర్, సోమార్‌పేట్, తిమ్మారెడ్డి, తిమ్మారెడ్డితండా, వెల్లుట్ల, ఆజామాబాద్ గ్రామాల్లో సభలు నిర్వహించారు. భిక్నూర్‌లో అసలైన లబ్ధిదారులకు కాకుండా కాంగ్రెస్ పార్టీ అనుయాయుల పేర్లను చదవడంతో ప్రజలు గొడవ ప్రారంభించారు. గొడవ పెద్దగా మారుతుండడంతో ఆర్డీవో మన్నె ప్రభాకర్ కల్పించుకొని ప్రజలను సముదాయించి, అనర్హుల పేర్లు తొలగించి, అర్హులైన వారిపేర్లు చేరుస్తామని హామీ ఇవ్వడంతో ప్రజలు శాంతించారు. లింగంపేటలో నూతన, పాత రేషన్‌కార్డు లబ్ధిదారుల పేర్లు చదివి వినిపించగా, మేజర్ గ్రామానికి కేవలం 79 కార్డులు మాత్రమే రావడంతో గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ గృహాలు సైతం అర్హులకు రాలేదని ఆరోపించారు. తాడ్వాయి మండలంలోని సంతాయిపేట, నర్సన్నపల్లిలో నిర్వహించిన గ్రామసభల్లో అదనపు కలెక్టర్ విక్టర్ పాల్గొన్నారు. రామారెడ్డి మండలంలోని ఆయా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. రెడ్డిపేట్‌లో లబ్ధిదారులకు పథకాల అమలులో అన్యాయం జరిగిందని గ్రామస్తులు అధికారులను నిలదీశారు. సదాశివనగర్ మండలం ఉత్తునూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పలువురు గ్రామస్తులు ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, తులం బంగారం, రుణమాఫీ గురించి అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించి, నిలదీశారు. పెద్ద కొడప్‌గల్ మండలం లింగంపల్లి గ్రామసభలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పాల్గొన్నారు. పిట్లం లో నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు పాల్గొన్నారు. నిజాంసాగర్ మండలంలోని మల్లూర్ తండా, ఆరేపల్లిలో గ్రామసభ నిర్వహించారు. బిచ్కుందలో గ్రామస్తులు రేషన్ కార్డుల విషయంలో అధికారులను నిలదీయడంతో తహసీల్దార్ సురేశ్ సమాధానం చెప్పేలోగా గ్రామస్తులంతా ఒక్కసారిగా లేవడంతో గ్రామసభ గందరగోళంగా మారింది. ప్రజాపాలనలో 2,600 మంది రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోగా 240 మంది పేర్లు జాబితాలో ఎలా వస్తాయని తాజా మాజీ సర్పంచ్ భర్త అధికారులను ప్రశ్నించారు. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య తోపులాట జరిగింది. ఎస్సై మోహన్‌రెడ్డి కలుగజేసుకొని ఇరు పార్టీల నాయకులను సముదాయించారు. బిచ్కుంద మండలం చిన్నగుల్లా గ్రామంలో అదనపు కలెక్టర్ విక్టర్ గ్రామసభలో పాల్గొన్నారు. నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం, మాల్తుమ్మెద, చీనూర్, ఆత్మకూర్, ధర్మారెడ్డి తదితర గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు.

గాంధారి మండలం మాధవపల్లిలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

మాచారెడ్డి మండలంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

నర్సన్నపల్లిలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ విక్టర్

లింగంపల్లి గ్రామసభలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ కిరణ్మయి

భిక్నూర్ గ్రామసభలో ప్రజలను సముదాయిస్తున్న ఆర్డీవో మన్నె ప్రభాకర్

సోమేశ్వర్‌లో గ్రామ సభలో పాల్గొన్న గ్రామస్తులు

బిచ్కుందలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

పోచారంలో జాబితాను చదివివినిపిస్తున్న అధికారులు

దరఖాస్తుల ఆహ్వానం

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న పోచారం

బాన్సువాడ, జనవరి 23 : ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ఐదో తరగతిలో ప్రవేశాల కోసం నిర్వహించే వీజీ సెట్ ప్రవేశ పరీక్ష కోసం దరఖాస్తు చేసుకోవాలని తాడ్కోల్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీబాయి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వీజీ సెట్ పరీక్షల కరపత్రాలను బుధవారం రాత్రి రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. పాఠశాలలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకునే వారికి ఫిబ్రవరి 1వ తేదీ వరకు అవకాశం ఉందని తెలిపారు.

ప్రశాంతంగా ఏఆర్టీ రాత పరీక్ష

ఏఆర్టీ పరీక్షలకు హాజరైన అభ్యర్థులు

బాన్సువాడ, జనవరి 23 : పట్టణంలోని మాతాశిశు దవాఖాలో గురువారం ఒక్క ఏఆర్టీ పోస్టుకు నిర్వహించిన రాత పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. బాన్సువాడలోని దవాఖానలో ఉన్న ఒకే ఒక ఏఆర్టీ పోస్టు కోసం 38 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 29 మంది పరీక్షల్లో పాల్గొన్నారు. ఈ పరీక్షను పారదర్శకంగా నిర్వహించామని ప్రతిభ కనబర్చిన వారికే పోస్టు దక్కనున్నదని జిల్లా డీసీహెచ్ఎస్, బాన్సువాడ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి తెలిపారు.

నేడు దివ్యాంగుల నిర్ధారణ శిబిరం

బాన్సువాడ టౌన్, జనవరి 23 : జిల్లా సంక్షేమ అధికారి, మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, అలీంకో సంస్థ ద్వారా దివ్యాంగుల నిర్ధారణ శిబిరాన్ని శుక్రవారం బాన్సువాడలోని ఎస్ఎంబీ ఫంక్షన్ హాల్ నిర్వహించనున్నట్లు సీడీపీవో, బాన్సువాడ ఐసీడీఎస్ అధికారులు తెలిపారు. ఎంపికైన దివ్యాంగులకు సహాయ ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

PUBLIC NOTICE
General public are hereby informed that my client **M/s Shriram Finance Ltd,** Branch: BANSWADA had agreed to accord Loan to **Appas War Gangaram** S/o Appas War Ramulu, Age 48 Yrs, Occ:Business, R/o H.No.1-79, Pedda Edgi Village, Jukkal (M), Kamareddy (Dist) by mortgage of the schedule referred property of **Appas War Munna Baai W/o Appas War Gangaram.** The above prospective Loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **5 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice
SCHEDULE OF THE PROPERTY
That the Open place comprised under Sy No.81/ **admeasuring 363 Sq.Yds** equal to Ac.0.03 gts) (Out of total extent Ac.1.29 gts equal to 0.03 Hectors) situated in Pedda Edgi Village of Jukkal mandal, Kamareddy District within the limtis of Gram Panchayat Pedda Edgi, Mandal Parishath Jukkal, Zilla Parishath Nizamabad under the jurisdiction of Regn.Sub Dist Bichkunda and Dist.Regn.Nizamabad
Bounded as: East: Road, **West :** Land of Digambar, **North:** Road, **South:** Remaining land of Govind Rao
Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad, Cell: 9848094409

PUBLIC NOTICE
General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Banswada Branch, Dist. Kamareddy** agreed to accord Loan to **Molla Sami** S/o Nabi Sab, Aged 38 Yrs, Occ: Business, R/o H.No.2-91, Kurthi (V) Pitlam (M), Kamareddy (Dist) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **5 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice
SCHEDULE OF THE PROPERTY
That the Open place comprised under Sy No.61/1/A1 admeasuring Eastern side 48'-0" fts, Western side 50'-6" fts, Northern side 32'-0" fts, Southern side 52'-0" fts total 229.83 Sq.Yds equal to 192.16 Sq.Mtrs situated in Block No.7, Thadkole Village, Banswada Mandal, Kamareddy District (Now merged in Municipality, Banswada), under the jurisdiction of Registration District Nizamabad and Sub District Banswada.
Bounded as below: East: Open place Laddaf Jubeda **West:** Open place of others **North:** Open place of Thota Srinivas, **South:** 30 feets wide road
Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad, Cell: 9848094409

చెరువులో దూకి మహిళ ఆత్మహత్య

- కుటుంబ సభ్యుల వేధింపులే కారణమంటూ ఫిర్యాదు

నాగిరెడ్డిపేట, జనవరి 23 : కుటుంబసభ్యుల వేధింపులు తాళలేక మహిళ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం చోటు చేసుకున్నది. ఎస్సై మల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఎర్రకుంట తండాకు చెందిన మలావత్ రేణుక (35)ను పదేండ్లక్రితం తండాకు చెందిన రాంచందర్‌కు రెండో భార్యగా ఇచ్చి వివాహం చేశారు. వీరికి కూతురు, కొడుకు ఉన్నారు. రాంచందర్ మొదటి భార్యకు కొడుకు సూర్య, కోడలు గంగి ఉన్నారు. కొంత కాలంగా రేణుకను మానసికంగా, శారీరకంగా తీవ్రంగా హింసిస్తున్నారు. మూడు నెలల క్రితం బాధలు భరించలేక తల్లిగారైన మెదక్ జిల్లా పాపన్నపేట మండలం జయరాంనాయక్ తండాకు వెళ్లింది. డిసెంబర్ 30న పెద్దల సమక్షంలో మాట్లాడి రాంచందర్‌వెంట పంపించారు. బుధవారం తండా సమీపంలోని జప్తిజాన్కంపల్లి శివారులోని చెరువులో దూకి మృతి చెందింది. మృతురాలి తండ్రి దేవాసోత్ ధన్‌సింగ్ ఫిర్యాదు మేరకు భర్త రాంచందర్, మొదటి భార్య కుమారుడు సూర్య, కోడలు గంగిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, శవానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

పీహెచ్‌సీ తనిఖీ

పెద్ద కొడప్‌గల్, జనవరి 23 : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో విద్య గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, ల్యాబ్, ఫార్మసీ గదులను పరిశీలించారు. తుది గడువు ముగియక ముందే తగిన జాగ్రత్తలు పాటించాలని, రిజిస్టర్లు, రికార్డులు సక్రమంగా పొందుపరచాలని సూచించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పనితీరును వందశాతం మెరుగుపరుచుకోవాలని పేర్కొన్నారు.

పెద్దకొడప్‌గల్ పీహెచ్‌సీని పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో విద్య

ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి


ముంబాజీపేట్‌తండాలో సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

కామారెడ్డి/బాన్సువాడటౌన్/లింగంపేట/గాంధారి, జనవరి 23 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థి సేన ఆధ్వర్యంలో గురు వారం సుభాష్ చంద్రబోస్ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ కిష్టయ్య, అధ్యాపకులు రాజ్‌గంభీర్‌రావు, సుధాకర్, చంద్రశేఖర్, కవిత, మీరా, విద్యార్థిసేన జిల్లా అధ్యక్షుడు వినయ్ కుమార్, నాయకులు హరికృష్ణ, రాహుల్, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు. బాన్సువాడ పట్టణంలోని సంగమేశ్వర చౌరస్తాలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని బాన్సువాడ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీనివాస్, ప్రసాద్, శ్రీధర్, సాయిలు, గంగారెడ్డి, శ్రీకాంత్, అశ్విన్, గంగారాం, విశాల్, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.లింగంపేట మండలంలోని ముంబాజీపేట తండాలోని ప్రభుత్వ పాఠశాలలో సుభాష్ చంద్రబోస్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం దూప్‌సింగ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను గాంధారి మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహించారు. మండల కేంద్రంలోని సుభాష్‌గల్లీలో ఉన్న నేతాజీ విగ్రహానికి స్థానిక యువజన సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

పాఠశాలలో చేరిన బడి బయటి విద్యార్థులు

లింగంపేట, జనవరి 23: మండలంలోని సజ్జన్‌పల్లి గ్రామంలో ఇద్దరు బడి బయటి పిల్లలను పాఠశాలలో చేర్పించినట్లు ఎంఈవో షౌకత్ అలీ తెలిపారు. గ్రామానికి చెందిన చిన్ని గారి విష్ణు, పెద్దోళ్ల సంపత్‌కుమార్ బడి మానేసి ఇంటి వద్ద ఉంటున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, సీఆర్పీలు విద్యార్థుల తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించగా నిత్యం పాఠశాలకు పంపడానికి అంగీకరించి గురువారం పాఠశాలలో చేర్పించారు. పాఠశాల హెచ్ఎం సాయన్న, ఉపాధ్యాయులు సత్యనారాయణ, పారు, ప్రతిమ, సమత, సంగమేశ్వర్‌తోపాటు సీఆర్పీ రాజు తదితరులు ఉన్నారు.

రైతులకు రుణాలు మంజూరు చేయాలి

లింగంపేట, జనవరి 23: జిల్లాలోని ఆయా ప్రాథమిక సహకార సంఘాల్లో రైతులకు రుణాలు మంజూరు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా సహకార సంఘాల పరిధిలోని రైతులు రుణాల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. మండలంలోని శెట్పల్లిసంగారెడ్డి, నల్లమడుగు, లింగంపేట సహకార సంఘాల్లో రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్నారని గుర్తు చేశారు. జిల్లా సహకార సంఘం అధికారులు, పాలకవర్గ సభ్యులు స్పందించి రైతులకు రుణాలు అందించి ఆదుకోవాలని కోరారు. రుణాలు అందించడంలో జాప్యం చేస్తే రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో నాయకులు భాస్కర్, సావిత్రి, రాములు, మధు తదితరులు ఉన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పెద్దకొడప్‌గల్, జనవరి 23 : రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు అన్నారు. పిట్లం మండల కేంద్రంతోపాటు మండలంలోని తిమ్మానగర్, రాంపూర్, కారేగాం గ్రామాల్లో నూతన సహకార సంఘ కార్యాలయాలు, దుకాణ సముదాయాలను ఎమ్మెల్యే గురువారం ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైర్మన్ మార గంగారెడ్డి, డీసీసీబీ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వైర్మన్ కుంట రమేశ్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ వైర్మన్ కృష్ణారెడ్డి, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం ప్రారంభం..

పెద్దకొడప్‌గల్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు నూతన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యులు రోహిత్ కుమార్, ఉమాకాంత్, నాయకులు మహేందర్‌రెడ్డి, మల్లప్ప పటేల్ తదితరులు పాల్గొన్నారు.

పెద్ద కొడప్‌గల్‌లో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు

బాధితుడికి సెల్‌ఫోన్ అందజేత

బాధితుడికి సెల్‌ఫోన్ అందిస్తున్న ఎస్సై సుధాకర్

లింగంపేట, జనవరి 23: మండలంలోని అయ్యపల్లి తండాకు చెందిన మునావత్ రమేశ్‌కు సెల్‌ఫోన్ అప్పగించినట్లు ఎస్సై సుధాకర్ గురువారం తెలిపారు. ఇటీవల సెల్‌ఫోన్ పోగొట్టుకున్న రమేశ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్‌ఫోన్ రికవరీ చేసి బాధితుడికి అప్పగించినట్లు చెప్పారు. సెల్‌ఫోన్లు పోగొట్టుకుంటే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్సై సూచించారు.

బైక్‌పై నుంచి పడి ఒకరి మృతి

మహిపాల్ (ఫైల్)

రామారెడ్డి(సదాశివనగర్), జనవరి 23 : బైక్‌పై నుంచి పడి ఒకరు మృతి చెందిన ఘటన సదాశివనగర్ మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకున్నది. స్థానిక ఎస్సై రంజిత్ తెలిపిన వివరాల ప్రకారం.. మున్నూరి మహిపాల్ (40) తన ఇంటి సమీపంలో బైక్‌పై వెళుతుండగా అదుపుతప్పి కింద పడడంతో తలకు తీవ్ర గాయమై మరణించాడు. అతడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించామని ఎస్సై తెలిపారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కరక్‌వాడీలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

గాంధారి, జనవరి 23 : మండలంలోని కరక్‌వాడీ గ్రామంలో ఐదు లక్షల రూపాయల ఎమ్మెల్యే నిధులతో సీసీ రోడ్డు పనులను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సీసీరోడ్డు పనులను నాణ్యతతో చేప్పట్టాలని, ప్రతి రోజూ వాటర్ క్యూరింగ్ చేయాలని సదరు కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు తూర్పు రాజు, కామెల్లి బాలరాజు, నాయకులు లైనీ రమేశ్, శ్యామ్, మధు, రవి, భాస్కర్, అశోక్, సంజీవ్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం పెట్టాలి

ఎల్లారెడ్డి రూరల్, జనవరి 23: విద్యార్థులకు ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని అందించాలని ఎంఈవో వెంకటేశం సూచించారు. గురువారం మండలంలోని ఆజామాబాద్, తిమ్మారెడ్డి, రత్నాపూర్ గ్రామాల ప్రాథమిక పాఠశాలలను ఆయన పరిశీలించారు. ఆయా పాఠశాలల విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు సంబంధించిన అన్ని రకాల రికార్డులను సిద్ధం చేయాల్సిందిగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఆయనతోపాటు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

రత్నాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో వెంకటేశం

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★ I, REGUNTA SAIRAM S/o. LATE REGUNTA RAJARAM R/o. H.No.1-44, Vill: & Mdl: Kammarpally, Dist. Nizamabad T.G., My Passport No. L7722075 Date of Issue 05-03-2014 Date of Expiry 04-03-2024 Place of Issue Hyderabad. my Father name was wrongly mentioned as PEDDA RAJRARAM (Old name) My father correct name is "REGUNTA RAJARAM" (New name) as per Aadhar card
NTZ-338294

WANTED
★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327009

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590